విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 29 మార్చి, 2024

సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన పలువురు టీడీపీ నేతలు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమక్షంలో పలువురు టిడిపి నేతలు వైకాపాలో చేరారు. ఆళ్లగడ్డలో ముఖ్యమంత్రి బస చేసిన శిల్పా నేచర్ హెూమ్ వద్ద వైఎస్సార్ జిల్లా కమలాపురం నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, అఖిలభారత బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు కాశీభట్ల సాయినాథ్ శర్మ, టీడీపీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఆర్టీసీ మాజీ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, బనగానపల్లె నియోజకవర్గం కోయిలకుంట్ల మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ వీఎస్ కృష్ణమూర్తి(లాయర్ బాబు) సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, శిల్ప చక్రపాణి రెడ్డి, సీనియర్ నాయకులు కర్ర హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువతకు డ్రోన్‌పై శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర – బనగానపల్లె : పట్టణ శివారులోని కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లి నందు ఆత్మ కర్నూల్ వారి సౌజన్యంతో డ్రోన్‌పై గ్రామీణ యువతకు ఆరు రోజుల శిక్షణా కార్యక్రమము నిర్వహించి చివరి రోజు యువతకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఇందులో సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ధనలక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయం లో నూతన సాంకేతికథపై గ్రామీణ యువత నైపుణ్యం పెంచుకొని డ్రోన్ పైలట్స్ గా రానించి సొంతంగా ఉపాధి పొందాలని సూచించారు. టెక్నికల్ ఏ ఒ మధుమతి మాట్లాడుతూ డ్రోన్ పై శిక్షణ కొరకు ఆసక్తి కలిగినవారు సంబంధిత మండల వ్యవసాయ అధికారుల ద్వారా సంప్రదించాలని సూచించారు. ఈ శిక్షణా అనంతరం డ్రోన్ లైసెన్స్ కొరకు 12 రోజుల శిక్షణ సైతం గుంటూరు, లాం, లో నిర్వహిస్తారని తెలియచేసారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ డ్రోన్ సాంకేతికతకు మంచి భవిష్యత్తు ఉందని, వాటిని వినియోగించి కూలీల కొరతను, రసాయన మందుల వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఆత్మ, బిటీయం చక్రవర్తి నాయక్, కేవీకే శాస్త్రవేత్తలు రమణయ్య, సుధాకర్, పాల్గొన్నారు.

అహెూబిలేశుని దర్శించుకున్న రాయల్ కాప్స్ సభ్యులు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిళం లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గురువారం జన్మ నక్షత్రమైన స్వాతిని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవ నారసింహ క్షేత్రాలను రాయల్ కాప్స్ గౌరవ సలహాదారుడు గూడూరు సంజీవ రాయుడు, ఏపీ, తెలంగాణ యూత్ పొలిటికల్ ప్రెసిడెంట్, జర్నలిస్టు అంగం శివ రాయల్, మనోజ్, గూడూరు సంతోష్, డాక్టర్ లక్ష్మణ్, ఏపీ టూరిజం హరిత మేనేజర్ గోపాల్, మాజీ సర్పంచ్ చౌటపల్లి పాములేటి, సర్పంచ్ ఉపేంద్ర, తదితరులు స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామీ వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్వామీ వారి ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

వ్యక్తిపై దాడి కేసు నమోదు

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : మండలంలోని చింతలాయపల్లి గ్రామంలో వ్యక్తిపై దాడి చేసిన పక్కిర పై కేసు నమోదు చేసినట్టు హెడ్ కానిస్టేబుల్ నరసింహులు గురువారం తెలిపారు. అదే గ్రామానికి చెందిన చిన్న బాల సుంకన్నపై పాత కక్షలు మనసులో పెట్టుకుని బుధవారం రాత్రి పక్కిర అతని ఇంటి వద్దకు వెళ్లిదాడి చేయడంతో తలకు రక్త గాయం అయిందన్నారు. బాల సుంకన్న ఫిర్యాదు మేరకు పకీరపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

సిద్ధం సభ వల్ల ప్రయాణికులకు ఇక్కట్లు

విశాలాంధ్ర – నంద్యాల రూరల్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన మేమంతా సిద్ధంసభ వల్ల వివిధ ప్రాంతాలకు వెళ్ళవలసిన ప్రయాణికులు ఇక్కట్లు పడ్డారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి త్వరలో జరగనున్న శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ప్రచార బస్సు యాత్ర కడప జిల్లా ఇడుపులపాయ నుండి ప్రారంభించారు. ఈ బస్సు యాత్ర గురువారం నంద్యాల పట్టణానికి 4 గంటలకు చేరుకుంది. దీంతో పోలీసు యంత్రాంగం నంద్యాల పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వేరే రహదారుల వెంట బస్సులు మళ్లించారు. బనగానపల్లె, బేతంచెర్ల, కర్నూలు ప్రాంతాలకు వెళ్ళ వలసిన బస్సులు లేకపోవడం వల్ల నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులు నానా అవస్థలు పడుతూ బస్టాండ్‌కి పరిమితమయ్యారు. బస్టాండ్లో త్రాగునీరు లేక కూర్చోవడానికి స్థలంలేక అల్లాడిపోయారు. ముఖ్యంగా జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర రాత్రి సమయానికి కర్నూలు పట్టణానికి చేరుకోవాల్సి ఉంది. దీంతో బనగాన పల్లెకు, కర్నూలుకు వెళ్ళవలసిన బస్సులు ట్రాఫిక్ అంతరం వల్ల ఆయా గ్రామాలకు, ప్రాంతాలకు బయలుదేర వలసిన బస్సులు ఎక్కడకెక్కడ నిలిచి పోయాయి. దీంతో ఆయా ప్రాంతాలకు వెళ్ళవలసిన ప్రయాణి కులు ,ప్రజలు ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మాకు అవస్థలు, ఇబ్బందులు పడడం అలవాటైందని బహిరంగంగా చెప్పడం గమనార్హం.

టీడీపీ ఆధ్వర్యంలో మహాశక్తి సమ్మేళనం

- 300 మంది మహిళలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర – నంద్యాల : నంద్యాల టౌన్ 24వ వార్డు టిడిపి నాయకులు సాయి రాం రాయల్ ఆధ్వర్యంలో 300 మంది మహిళలు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌ల సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఫరూక్, ఫిరోజ్‌లు మాట్లాడుతూ నంద్యాలలో రోజురోజుకు వైసిపి గ్రాఫ్ పడిపోతుందని, యువకులు, విద్యార్థులు, మహిళలు కార్మికులు కర్షకులు ప్రజలందరూ ఈ వైఎస్ఆర్సిపి పై విసుకు చెందుతున్నారని, వైఎస్ఆర్సిపికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోలో పొందుపరిచిన పథకాలలో సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, 18 నుంచి 59 సంవత్సరాల్లోపు ఉన్న మహిళలకు నెలకు 1500 రూపాయలు, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే వారికి సంవత్సరానికి 15000 రూపాయలు, మహిళలు వారి వారి జిల్లాలో ఎక్కడ తిరిగిన ఉచిత బస్సు ప్రయాణం, రైతుకు ఏటా 20 వేల రూపాయలు ఇలా ఎన్నో పథకాలకు ఆకర్షితులై ఈరోజు టిడిపిలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాగే తెలుగుదేశం పార్టీకి మెజారిటీ తీసుకుని వచ్చి సీఎంగా చంద్రబాబును, నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని వారు మహిళలను కోరారు.

పోటాపోటీ ప్రచారంలో వైసీపీ, టీడీపీ

- అభివృద్ధి మీద బుగ్గన ఆశలు
- వ్యూహాత్మకంగా ప్రచారంలో కోట్ల

విశాలాంధ్ర– డోన్‌ఆ రూరల్: ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది డోన్ నియోజకవర్గంలో రాజకీయ వేడి మొదలైంది. అటు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఆయన కుమారుడు అర్జున్ రెడ్డి గ్రామ గ్రామాన ప్రచారం చేస్తూ నియోజకవర్గంలో తాము చేసిన అభివృద్ధి గెలిపిస్తుందని ఎక్కువ ఆశలు పెట్టుకున్నారు. కోట్ల రూపాయలతో భవన సముదాయాలు, పల్లె లకు రోడ్లు, త్రాగునీరు అందించడం వలన నియోజక వర్గ ప్రజలు తమ పార్టీ వైపు ఉన్నారని కార్యకర్తలు, నాయకులు విశేష కృషిచేసి తమ గెలుపుకు సహకరిస్తారని రాజారెడ్డి దీమగా ఉన్నారని, వ్యూహా త్మక ప్రచారం చేస్తున్న కోట్ల: అనూహ్యంగా ఎన్ని కల బరిలోకి వచ్చిన కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ఎలాగైనా గెల వాలని తనదైన శైలిలో నియోజకవర్గంలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పూర్వపు కార్యకర్తలను డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ వారి తనయుడు రాఘవేంద్ర రెడ్డిలు కలుస్తూ తమ విజయానికి సహకరించాలని వార్డుల వారీగా ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రతి గ్రామంలో కోట్ల, కెయి వర్గాలకు సంబంధించిన కార్యకర్తలు అభిమానులు ఉండడం వల్ల తమకు విజయం నల్లేరు మీద నడకే నన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇరు పార్టీల హెూరా హెూరి ప్రచారంలో ప్రజలు ఎటువైపు మొగ్గుచూపు తారో వేచి చూడాల్సిందే మరీ.

రాయలసీమ ప్రాజెక్టులపై స్పష్టమైన వైఖరి ప్రకటించండి

విశాలాంధ్ర – నంద్యాల : రాయలసీమ ప్రాజెక్టుల పరిస్థితి నానాటికి దిగుజారుతున్నదని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నంద్యాల సమితి కార్యాలయంలో ప్రజా సంఘాల నాయకులతో కలిసి త్రాగు, సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు మంచి నీటి ప్రాజెక్టులుగా, పాలకుల విధానాలతో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు ఉత్సవ విగ్రహాలుగా మారే పరిస్థితులను రాయలసీమ సమాజం దృష్టికి తీసుకొని పోవ డానికి ఏప్రిల్ 12 నుండి ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమాన్ని చేపడుతామని ఆయన పేర్కొన్నారు. ఏకైక రాజ ధాని, మూడు రాజధానుల విధానాలను పాలకులు కేవలం తమ ఆర్థిక, రాజకీయ సామ్రాజ్యాలను విస్తరించుకోవడానికి అమరావతి, విశాఖలో ఏర్పాటుకై చేపట్టారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, రాయలసీమ సాగునీటి సాధన సమితి కర్నూలు కార్యనిర్వాహక సభ్యులు డేవిడ్, జనచైతన్య వేదిక నాయకులు శేషాద్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని అన్ని స్థానాలు గెలిచి సీఎం జగన్‌కు కానుకగా ఇద్దాం : ఎమ్మెల్యే శిల్పా

విశాలాంధ్ర – నంద్యాల : జిల్లాలోని అన్ని స్థానాలు గెలిచి సీఎం జగన్ కు కానుకగా ఇద్దామని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణం బొమ్మలసత్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మేమంతా సిద్ధం సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్ కు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలసిల రఘురాం, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదికపై రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, నంద్యాల జిల్లా ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, కాటసాని రాంరెడ్డి, గంగుల నాని, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాష, మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి సీఎం జగన్ పొగడ్తలతో ముంచెత్తారు. 2024లో రెండవసారి కాబోయే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ను అభివర్నించారు. నంద్యాల జిల్లాలోని ఎంపీ స్థానంతో పాటు అన్ని ఎమ్మెల్యే స్థానాలను గెలిచి రాష్ట్రంలో రెండవసారి వైకాపా అధికారం చేపడుతుందని జోష్యం చెప్పారు జగనన్నే మన ధైర్యం అని, టికెట్ ప్రకటించక ముందు నీకు టికెట్ వస్తుందా అని అడగగా తాను తన టికెట్ తన జేబులోనే ఉందని చెప్పానని, మన ధైర్యం, మన బలుపు అంతా జగనన్నే అని పేర్కొన్నారు. టిడిపి తరఫున రెండుసార్లు మంత్రిగా,డిప్యూటీ స్పీకర్ చేసిన వ్యక్తి చేయలేని పనులను తమ ప్రభుత్వం వచ్చిన మూడు సంవత్సరాల్లోనే చేసి చూపించామని పేర్కొన్నారు. నంద్యాలను జిల్లాగా చేయడంతో పాటు మెడికల్ కళాశాలను నిర్మించామని, 154 కోట్ల రూపాయలతో అమృత్ స్కీం నిర్మించామని, అర్బన్ హెల్త్ సెంటర్లు, ఆర్బికేలు, ఇంటి స్థలాలు, మిర్చి యార్డ్ తదితర అభివృద్ధి పనులు చేశామని వివరించారు. తిరిగి ప్రభుత్వం ఏర్పడితే నంద్యాలలో అండర్ గ్రౌండ్ ఏర్పాటు చేయాలని, రింగ్ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే శిల్పా సీఎం జగన్ ను కోరారు. ఈ సభలో వైకాపా నాయకులు మార్కెట్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, మైనార్టీ సంక్షేమ సలహాదారు డిఎస్ హబీబుల్లా, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, మాజీ చైర్మన్ దేశం సులోచన, ఎమ్మెల్యే సతీమణి శిల్ప నాగిని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోను విడుదల చేసి ఎన్నికల ప్రచారం చేయండి : నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు

విశాలాంధ్ర – కోయిలకుంట్ల: ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి ఇద్దరూ మేనిఫెస్టోను విడుదల చేసి ప్రచారం నిర్వహించాలని నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అందనం దేవరాజు ఇద్దరిని డిమాండ్ చేశారు. గురువారం కోయిలకుంట్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు మేనిఫెస్టోను విడుదల చేయాలన్న ఆలోచన ఇద్దరికి రాకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. దివ్యాంగు లకు నిరుద్యోగులకు దళితులకు సంబంధించిన మేనిఫెస్టోను ప్రజల ముందర ఉంచాలని వారిద్దరిని ఆయన కోరారు. వికలాంగుల సమస్యలు పింఛన్ పెంపు రాజకీయ రిజర్వేషన్ అంత్యోదయ కార్డులు ప్రతి ఒక్క వికలాంగునికి అర్హత కలిగినటువంటి వారికి మూడు చక్రాల వెహికల్ తదితర డిమాండ్లు ప్రభుత్వం ప్రతిపక్షాల ముందర ఉంచామని ఆయన గుర్తు చేశారు. నిరుద్యోగులకు సంబంధించిన ఉపాధి ఉద్యోగ అవకాశాలు ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి తదితర అంశాలను నిరుద్యోగులకు తెలియచేయాలని ఆయన ఇద్దరినీ కోరారు. దళితులకు సంబంధించినటువంటి సబ్ ప్లాన్ నిధులు దళితులకు అందేలా అధికారంలోకి వచ్చేటు వంటి పార్టీ కృషి చేయాలని ఆయన కోరారు. దళితుల సబ్ ప్లాన్ నిధులు ఇంతవరకు ఏ పార్టీ దళితు లకు ఖర్చు పెట్టలేదని ఇకనైనా దళితుల గురించి ఆలోచించి సబ్ ప్లాన్ నిధులు ప్రతి దళిత కుటుం బానికి అందేలా చూడాలని ఆయన ఇద్దరినీ కోరారు.

నాలుగు గడ్డివాములు దగ్ధం

విశాలాంధ్ర –ఉయ్యాలవాడ: మండలంలోని రూపనగుడి గ్రామంలో ఇద్దరు రైతులు పెద్ద కొండయ్య, చిన్న కొండయ్యలకు చెందిన నాలుగు గడ్డి వాములు గురువారం అగ్నికి ఆహు తయ్యాయి. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతోనే ప్రమాదం చోటు చేసుకుందని బాధిత రైతులు వాపోయారు. గడ్డివాముల సమీపంలో వంట నూర్పిడి అనంతరం కుప్పగా వేసుకున్న 30 ఎకరాలోని శనగ పొట్టు కూడా వాముల సమీపంలో ఉండడంతో కాలి బూడిదైంది. సుమారు రెండు లక్షల మేరకు పశుగ్రాసం దగ్ధమైనట్లు నష్టం వాటిలిందని రైతులు పేర్కొన్నారు. గ్రామస్తులు ఆళ్లగడ్డ ఫైర్ ఇంజన్ అధికారులకు సమాచారం చేరవేయడంతో హుటా హుటిన గ్రామానికి చేరుకుని మంటలను అదుపు చేయడంతో పక్కనున్న గడ్డివాములకు ప్రమాదం తప్పింది.

పదవీ విరమణ చెందిన ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర – ప్యాపిలి : పట్టణంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో పదవి విరమణ అవుతున్న ఉపాధ్యాయురాలు షర్మిల సుహాసినికి ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ వెంకట్ నాయక, కన్వీనర్ చిన్నపరెడ్డి, వీరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు షర్మిల సుహాసిని దాదాపు 30 సంవత్సరాలుగా విధులు నిర్వహించి అంతేకాకుండా ఎస్టియు సంఘం తరఫున కార్యక్రమాలకు హాజరయ్యారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టి నాయకులు కిరణ్ కుమార్,, సుదర్శన్ రెడ్డి, నాగ మల్లేష్, రామంజినేయులు, ఇబ్రహీం సాహెబ్, విజయ్ కుమార్ రెడ్డి, ప్రభావతి, సునీత, గురువర్ధిని, ప్రభావతి తదితర ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

మీ భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు కాపాడుకోవడానికి వైసీపీకి ఓటు వేయండి : సీఎం వైఎస్ జగన్

విశాలాంధ్ర – శిరివెళ్ల : ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో గ్రామ ప్రజలు రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందిన వారు వైసీపీ సర్కార్ చేసిన మంచి పనులను వివరిస్తూ సీఎం జగనన్నను పొగిడారు. రాష్ట్ర విభజన తర్వాత నాకంటే ముందు 75 ఏళ్ల వృద్ధుడు పాలించాడు. అతను 14 ఏళ్లు సీఎంగా పనిచేశారు, ఆయనకు 45 ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది, అతనితో పోలిస్తే నేను చాలా చిన్నవాడిని. అయితే 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన ఆయన ఈ గ్రామంలో సానుకూల మార్పు తీసుకొచ్చింది ఏమి లేదన్నారు. మరి నేను సీఎంగా ఈ గ్రామానికి మంచి చేసానో లేదో గమనించండి, తర్వాత దయచేసి మీరు ఓటు వేసేటప్పుడు ఆలోచించి ఓటు వెయ్యాలన్నారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అళ్ళగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్ రెడ్డి, ప్రభుత్వ జలవనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి గంగుల విజయసింహారెడ్డి ,గ్రామ పంచాయతీ సర్పంచ్ శుభాన్వలి, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ దిల్షాద్ ముజాఫర్ హుస్సేన్, సర్పంచులు జింకల నాగన్న, నరసింహారెడ్డి, మందాల రాధికా, శివారెడ్డి, కైప రఘునాథరెడ్డి, కందుల మల్లేశ్వరి, ప్రసాద్ రెడ్డి. లక్కాకుల సాలమ్మ, చంద్ర పెద్ది రమణయ్య, డి హుస్సేన్ బి, గుర్రప్ప ఇతర నాయకులు కార్యకర్తలతో పాటు గ్రామ సభలో 5 వేల మందికి పైగా పాల్గొన్నారు.

కాటసాని చంద్రశేఖర్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే బీసీ, బైరెడ్డి

విశాలాంధ్ర – బనగానపల్లె: కాటసాని చంద్రశేఖర్ రెడ్డిని బనగానపల్లె టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్, టిడిపి నాయకుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి గురువారం రాత్రి కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాటసాని చంద్రశేఖర్ రెడ్డి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సొంత సోదరుడు, మరియు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి సోదరుడు అవుతాడు. వారం రోజుల క్రితం వైసీపీని వీడి చంద్రబాబు సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్న వంగల పరమేశ్వర్ రెడ్డి బావా బామ్మర్దులు. నేడు బనగానపల్లె పర్యటనకు టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరవుతున్న దృశ్య వీర కలయిక ఎంతో ప్రాధాన్యత సంచరించుకున్నది. వంగల పరమేశ్వర్ రెడ్డి, కాట్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా గళం సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర– కోవెలకుంట్ల : బనగానపల్లెలో జరిగే ప్రజా గళం సభను విజయవంతం చేయాలని కోయిలకుంట్ల మండల టిడిపి అధ్యక్షుడు అమడాల మద్దిలేటి అన్నారు. ఆయన గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బనగానపల్లె పెట్రోల్ కూడలి వద్ద ఉదయం 11 గంటలకు ఎన్నికల ప్రచార భాగంగా నారా చంద్రబాబు నాయుడు ఈ సభకుహాజరవుతున్నారని ఆయన అన్నారు. మండలంలోని టిడిపి నాయకులు. కార్యకర్తలు, జనసేన నాయకులుకార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వివాహానికి ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర – బనగానపల్లె: మండల పరిధిలోని యనకండ్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి, బిసి ఇందిరమ్మ దంపతులు వివాహానికి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామం లోని టీడీపీ నాయకుడు బిసి మదన భూపాల్ రెడ్డి అదే గ్రామానికి చెందిన, వల్లెపు నాగమణి కుమార్తె వివాహమునకు ఆర్థిక సాయం అందజేశారు.

16 రోజుల మల్లన్న హుండీ ఆదాయం

విశాలాంధ్ర– శ్రీశైలం: ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీశైలం మహా క్షేత్రంలో గత 16 రోజుల నుండి భక్తులచే సమర్పించబడిన కానుకలను గురువారం ఉదయం లెక్కించటం జరిగింది .ఈ లెక్కింపులో స్వామి అమ్మవార్లకు1,81,13,485 రూపాయల నగదు పలు దేశాల విదేశీ కరెన్సీ రాబడిగా లభించాయి .ఈ హుండీ లెక్కింపు అంతా కూడా సీసీ కెమెరాలు నిఘా సమక్షంలో మరియు పోలీసు మరియు సెక్యూరిటీ సిబ్బంది నిఘా సమక్షంలో లెక్కించటం జరిగిందని కార్యనిర్వహణ అధికారి డి పెద్దిరాజు తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

విశాలాంధ్ర – జూపాడుబంగ్లా: మండలంలోని తుడిచెర్ల గ్రామంలో శ్రీ శంకర మల్లేశ్వర సమేత భ్రమరాంబిక దేవస్థానం నందు గురువారం టీడీపీ మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ కుమారుడి వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. కడియం వెంకటేశ్వర్లు యాదవ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య, నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎంపీపీ మందడి వెంకటరామారెడ్డి, మందడి నారాయణరెడ్డి, గిరీశ్వర్ రెడ్డి, వీరం ప్రసాద్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, రమణారెడ్డి,మహేష్ నాయుడు, వేణుగోపాల్ రెడ్డి, బాబు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులపై దాడి హేయమైన చర్య : భూమా అఖిలప్రియ

- వైసీపీ నాయకుల అరాచకాలు భరించలేక టీడీపీలోకి వలసలు
- సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగు
- ఇంటింటి ప్రచారానికి జననీరాజనాలు

విశాలాంధ్ర – చాగలమర్రి : సీఎం జగన్ మోహన్‌రెడ్డి ముఖాముఖి సమావేశంలో వినతి పత్రం ఇవ్వడానికి వెళ్ళిన రైతులపై చేయి చేసుకోవడం హేయమైన చర్య అని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆరోపించారు. గురువారం చాగలమర్రి పట్టణంలోని బుగ్గరస్తా, ఎరుకల కాలనీ చెంచు కాలనీలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భూమా అభిమానులు పెద్ద ఎత్తున మాజీ మంత్రి కి గజమాలలతో ఘన స్వాగతం పలికారు. మాజీ మంత్రి ఆయా కాలనీలలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో ఆళ్ళగడ్డ సభలో వంద కోట్ల నిధులు మంజూరు చేస్తూన్నట్లు ప్రకటించిన సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆ నిధులు మంజూరు చేయకుండా ఉంటే స్థానిక ఎమ్మెల్యే ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. సిఎం యర్రగుంట్లలో ఏర్పాటు చేసినది రైతుల ముఖాముఖి కాదని వైసిపి నాయకుల సమావేశమన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతాయన్నారు. వైసీపీ నాయకుల అరాచకాలను తట్టుకోలేక సొంత కార్యకర్తలే టిడిపిలోకి వలసలుగా వచ్చి చేరుతున్నారన్నారు. ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే ఉన్నాడా, లేడా అనే పరిస్థితి నెలకొందని ఆమె విమర్శించారు. వీరు ప్రజల వద్దకు ఓట్లు అడగడానికి వెళ్తున్నారు, తప్ప ప్రజా సమస్యల పరిష్కారం చూపుతామని చెప్పడం లేదన్నారు. ఎమ్మెల్యే స్వగ్రామం యరుగుడిదిన్నె గ్రామం చుట్టుపక్కల గ్రామాలైన చందలూరు పేరూరు మంద ఈూరు గ్రామాల్లోని రైతులకునీరు అందజేయాలంటే ఎమ్మెల్యే అమ్మగారికి డబ్బులు అందజేయాలని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసి రైతులకు ఏమన్నా కమిషన్లలో డిస్కౌంట్ ఇప్పిస్తారా అని అడుగుతామన్నారు. రైతులకు పంటలు సరిగా పండగ డబ్బులు చేతికే అందక ఇలాంటి సమయంలో అంతడబ్బులు ఇవ్వలేరు కాబట్టి ముఖ్యమంత్రి కరుణించి కొంచెం డిస్కౌంట్ ఇప్పించి రైతులకు నీరు అందేలా చేయమని కోరుతామన్నారు. వచ్చే రోజుల్లో రైతు అనే అతనే కనుమరుగుతావురన్నారు. ఆళ్లగడ్డలో అరాచకాలు హత్యలు ఎక్కువైపోతున్నాయి అన్నారు. యువత గంజా యికి బానిసలు ఆయి మత్తులో బతుకుతున్నారన్నారు. నియోజకవర్గంలో యువత బాగుపడాలంటే టీడీపీ కి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. పిల్లలు చదివిన చదువుకో ఉద్యోగాలు తెప్పించాలంటే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్రము ఆళ్లగడ్డను బాగుపరిచే గ్యారెంటీ తాము తీసుకుంటున్నామన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేస్తే రాష్ట్రాన్ని ఆళ్లగడ్డను అమ్మేస్తారన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్అన్సర్ భాష,మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి ,కొలిమి మాబు షరీఫ్, ఎన్ఎండి రఫీయుద్దీన్, జెట్టి నాగరాజు, ముల్లా అజీమ్, గఫార్, అజీమ్, నూర్ బాష, ఆలంసా గారి మౌలాలి, ఖలీల్ హనీఫ్ , అబ్దుల్లా, ఆకుల ఇర్షాద్, కెఆర్‌కె రవి, కాజా రసూల్ ,సల్లా నాగరాజు, గుత్తి నర్సింహులు, కరిముల్లా, షాబా, అమీర్, బషీర్, ఆర్ గఫార్, కామిశెట్టి రమేష్, సుధాకర్, మద్దూరు మాబులాల్, రియాజ్, రాజేష్, జింకమదార్ వలి, కశినేని ఓబులేష్, సాయి, వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టండి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు :పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఏప్రిల్ 1వ తేది నాటికి అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన నోడల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పోలింగ్ కేంద్రాలకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా పోలింగ్ కేంద్రాలకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై నోడల్ అధికారులతో చర్చించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో రెండు లైట్లు, ఫ్యాన్స్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో బాత్ రూమ్ తో పాటు టాయిలెట్ విత్ రన్నింగ్ వాటర్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాత్ రూమ్ లకు అమర్చే డోర్స్ ను రెండు రోజుల లోపు ఏర్పాటు చేయాలని ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ వారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి ప్రసన్న, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, ఈడబ్ల్యుఐడీసీ లక్ష్మి నారాయణ, కర్నూలు మున్సిపల్ సిబ్బంది, ఎమ్మిగనూరు మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డి, గూడూరు మున్సిపల్ కమీషనర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి గారు న్యాయ రాజదాని, హైకోర్టు ఎక్కడ..?

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : శ్రీభాగ్ ఒప్పందం ప్రకారం, అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తానని, కర్నూలును న్యాయ రాజదానిగా చేస్తానని అసెంబ్లీ సాక్షిగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లా న్యాయవాదులు కర్నూలుకు హైకోర్టు కావాలని సుమారు 50 రోజులపాటు రిలేనిరాహారదీక్షలు చేశారు. సీఎం హామీ ఇచ్చారు. జిల్లా ప్రజల్లో ఆనందం కట్టలు తెంచుకుంది. సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ ఒక అడుగు ముందుకు వేసి థ్యాంకు సీఎం సార్ అంటూ నగరంలో ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి ర్యాలీలు నిర్వహించారు. మరోవైపు కర్నూలు నగరంలో రాయలసీమ గర్జన ఏర్పాటు చేసి మంత్రులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పెద్దఎత్తున యువతన తరలించి బారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాద్‌రెడ్డి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ కర్నూలులో హైకోర్టు పెడుతున్నామని, జగన్నాథగట్టుపై నిర్మాణం చేపడుతున్నామని



హైకోర్టు చుట్టుపక్కల 10 కిలోమీటర్ల దూరం వరకు కనిపించేలా నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. కర్నూలుజిల్లా ప్రజలతో పాటు రాయలసీమ ప్రజలు కూడా హర్షించారు. హామీ ఇచ్చి మూడేళ్ల అయింది. నేటికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ముఖ్య మంత్రి హడావుడిగా కర్నూలు జగన్నాథగట్టుపై జాతీయ న్యాయయూనివర్శిటీకి శంఖుస్థాపన చేశారు. దీనికి రూ.1000 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. న్యాయ రాజదాని, హైకోర్టు ఏమైందో ప్రజలకు సమాదానం చెప్పాల్సిన అవసరం ఉంది. కర్నూలు జిల్లాలో నిత్యం కరువు విలయతాండవం చేస్తుంది. ఇక్కడ ప్రజలకు ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస పోతుంటారు. కరువు నివారణ కోసం శాశ్విత పరిష్కారం చేపట్టాలని ఇక్కడి ప్రజలు పదేపదే కోరుతున్నారు. కాని పాలకులు ఎన్నికల సమయంలో తప్పా ఇక్కడి కరువు వారికి కానరాదు. వేదవతి, గుండ్రేవుల, ఆర్‌డీఎస్ లాంటి ప్రాజెక్టుల నిర్మాణం చేపడితే ఇక్కడ కరువు కానరాదు. ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం ఈ ఐదు సంవత్సరాల్లో ఏమైనా చేశారా అంటే ఏమీ లేదు. పాదయాత్ర సమయంలో ఇక్కడి సమస్యలు స్వయంగా చూసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమ వాసిగా తాను సీఎం అయిన తరువాత రాయలసీమ ప్రజలు పడుతున్న ఇబ్బందులు, వలసల నివారణకు , శాశ్విత కరువు నివారణ కోసం ఏమి చేశారో చెప్పాల్సిన అవసరం ఉంది.111

శ్రీశైలానికి పాదయాత్ర చేపట్టిన కర్ణాటక భక్తులు

విశాలాంధ్ర - హొళగుంద : శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం కోసం కర్ణాటక భక్తులు దాదాపు వేయి మంది కాలినడకన పాదయాత్ర చేపట్టారు . కర్ణాటక భక్తులకు హొళగుందలో మల్లన్న స్వామి భక్తుల బృందం గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మెడికల్ స్టోరే యజమాని సిద్ధమల్ల భక్తులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మార్లమడకి, చిన్నహేట, బిజీ హళ్లి, ఎల్లార్తి తదితర గ్రామాల్లో శ్రీశైల మల్లన్న పాదయాత్ర చేస్తున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వాదనహట్టి స్వామి వారి ఆధ్వర్యంలో వెయ్యి మంది భక్తులు పాదయాత్ర చేపట్టినట్లు మెడికల్ స్టోర్ యజమాని సిద్ధమల్ల తెలిపారు .మహిళా భక్తులు పిల్లలు పాదయాత్రలో పాల్గొన్నారు. కర్ణాటక భక్తులు సిద్దేశ్వర స్వామి, సాయిబాబా, సాయి అన్న దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు మండుటెండను లెక్క చేయకుండా భక్తులు పాదయాత్ర చేశారు.

సీఎం సభ విజయవంతం చేయాలి : బుట్టా రేణుక

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల పరిధిలోని అలువాల, కున్నూరు, గోనెగండ్ల గ్రామల్లో గురువారం బుట్ట రేణుక పర్యటించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ శుక్రవారం ఎమ్మిగనూరు నియోజకవర్గంలో జరిగే సిద్ధం బహిరంగ సభకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్నారని, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉన్న తాలుకా, మండల కమీటీలు, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు,ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేయాలన్నారు. వైసీపీ మండల యూత్ అధ్యక్షులు టీకే బందేనావాజ్, మాజీ సర్పంచ్ లింగన్న, భక్త వత్సల రెడ్డి, శేఖర్ రెడ్డి,కాశీ విశ్వనాథ్ రెడ్డి, గోవిందు,మండల వైస్ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, ముని స్వామి, మురళి నాయుడు, రాఘవేంద్ర నాయుడు, కర్రెన్న పాల్గొన్నారు.

బుక్ కీపర్లను సస్పెండ్ చేయండి

విశాలాంధ్ర - వెల్దుర్తి : ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికార పార్టీ తరపున పాల్గొన్న బుక్ కీపర్లను వెంటనే సస్పెండ్ చేయాలని చెరుకులపాడు గ్రామానికి చెందిన కంపాట పార్వతయ్య తహశిల్దార్ అనంత ఆచారికి గురువారం వినతి పత్రంసమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామానికి చెందిన సుధాకర్, రంగడు అనే ఇద్దరు బుక్ కీ పర్లు ఎన్నికల కోడ్ను విస్మరించి వైకాపా పార్టీ తరపున ప్రచారంలో పాల్గొంటూ, పార్టీ సమావేశాలకు హజరౌతున్నారని, పొదుపు గ్రూపులలో ఉన్న సభ్యురాలను భయపెడుతున్నారని, వారి ఇద్దరిపైశాఖపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని కోరారు.

సంక్షేమ పథకాలే జగనన్నకు ఆశీర్వాదం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రభుత్వ సంక్షేమ పథకాలే జగనన్నకు ఆశీర్వాదం అని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. గురువారం మండల కేంద్రమైన మద్దికేర మద్దమ్మవ్వ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టి, ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో కుల, మత, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర - తుగ్గలి: రాష్ట్రంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలను పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి గురువారం పరిశీలించారు. తుగ్గలి మండల పరిధిలోని మిద్దె తాండ, బోల్లవానిపల్లె,రోల్లపాడు తాండ, కడమకుంట్ల, పగిడిరాయి, చెన్నంపల్లి, రామలింగాయపల్లె, గిరిగెట్ల, అమీనాబాద్ తదితర గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీఓ పరిశీలించారు.అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమయిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాలలో పార్టీలకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలను గోడలకు ఉన్న అధికార పార్టీ రంగును తొలగించాలని ఆమె అధికారులకు తెలియజేశారు. తుగ్గలి తహసిల్దార్ షర్మిల, ఆర్ఐ సుధాకర్ రెడ్డి, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఏలు, పాల్గొన్నారు.

పూర్తయ్యిన హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - తుగ్గలి: మండల పరిధిలోని పెరవలి గ్రామంలో వెలసిన శ్రీభూదేవి, రాజ్యలక్ష్మి సమేత శ్రీ రంగనాథ స్వామి హుండీ లెక్కింపును ఆలయ ఈఓ చంద్రశేఖర్, ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో హుండీ లెక్కిపు నిర్వహించారు.హుండీ లెక్కింపు అనంతరం.ఆలయ ఈఓ చంద్ర శేఖర్ మాట్లాడుతూ భక్తులు ఈ సంవత్సరం హుండీలో దన రూపేణా వేసిన డబ్బులు రూ. పదహారు లక్షల మూడువేల ఏడు వందలా ఎనభై నాలుగు రూ అని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ.1,87, 573 ఆలయానికి ఆదాయం పెరిగిందని అన్నారు.

పశువుల దాహార్తిని తీర్చడానికి చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు సమీపంలో ఉన్న 1 ఆర్, 76ఆర్ బ్రాంచ్ కాలువలకు నీరు వదలి పశువుల దాహార్తిని తీర్చడానికి చర్యలు తీసుకోవాలని ఆర్టీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల తిక్కన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనందరాజు గురువారం తుంగభద్ర దిగువ కాలువ ఆదోని డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శైలేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఎల్ ఎల్ సి దిగువ కాలువ ద్వారా సమయానుకూలంగా నీరు విడుదల చేయిస్తూ జిల్లా వ్యాప్తంగా వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందుస్తు చర్యలు చేపట్టినందుకు ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. రబీ సీజన్ ముగిసే సమయం ఆసన్నమయిందన్నారు. కర్నూలు జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా చెరువులు, వాగులు, వంకలు ఎండిపోయాయన్నారు. దీంతో పశువులు, గొర్రెలు, మేకలు తాగడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దకడబూరు గ్రామం నందు సుమారు 2000 వేలకు పైగా గొర్రెలు, మేకలు, 1000 పైగా

పశువుల మంద ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జిల్లా కమిటీ సభ్యులు మేతరి సురేష్, బాబు, రాజు పాల్గొన్నారు.

ఎండలో బయటకెళ్ళేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: వేసవి మండుటల నేపథ్యంలో తప్పనిసరిగా బయటికి వెళ్లాల్సి వస్తే అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ చెప్పారు. గురువారం గాయత్రి ఎస్టేట్ క్లినిక్‌లో రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా మండుటెండల నుంచి రక్షణ పొందేందుకు అవసరమైన గొడుగులను పేద ముస్లిం మహిళలకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి మండుటెండల నేపథ్యంలో ప్రజలు అవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచించారు. ముఖ్యంగా పేద ప్రజలు పనిచేస్తే తప్ప పూట గడవదని అలాంటివారు బయటికి రావాలంటే ఎండ వేడి గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ సొంత లాభాన్ని కొంత మానుకొని పొరుగు వారికి సేవ చేయాలన్న సూక్తిని పాటిస్తూ పేద ప్రజల కోసం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు. ఇందు కోసమే తాను పేద ముస్లిం మహిళలకు ఎండ వేడిమి గురి కాకుండా వీలుగా గొడుగులను పంపిణీ చేశానని వివరించారు .ముఖ్యంగా ఈ మండుటెండల నేపథ్యంలో ఎండల వేడికి గురైతే వడదెబ్బ లాంటి ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. ఎండ వేడికి గురి కావడం వల్ల శరీరంలో నీటి శాతం తక్కువ కావడం, ఎలక్ట్ లైట్స్ లోపించడం వల్ల మూత్రపిండాలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ఎండాకాలంలో పరిశుభ్రమైన నీళ్లు తాగాలని కలుషితమైన నీటిని తాగడం వల్ల విరోచనాలు ,గ్యాస్ట్రో ఎంటరైటిస్, కలరా, టైఫాయిడ్, జాండీస్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వివరించారు. ముఖ్యంగా బీపీ షుగర్ వంటి జబ్బులతో బాధపడే వారితో పాటు వృద్ధులు ,చిన్న పిల్లలు తగిన

జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీలైనంత వరకు స్ట్రీట్ ఫుడ్ తీసుకోవద్దని దీనివల్ల ఫుడ్ పాయిజన్ వంటి సమస్యలు ఎదురవుతాయని సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్యవేదిక నగర అధ్యక్షురాలు మీసాల సుమలత తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లు స్వేచ్ఛగా ఓటును వినియోగించుకోవాలి : జేసీ

విశాలాంధ్ర- కల్లూరు: ఓటర్లు ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయోగించు కోవాలని ఎలాంటి ఇబ్బందులు గురైన ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకొస్తే తగు చర్యలు తీసుకొని ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పాటుపడతామని పాణ్యం నియోజకవర్గ ఆర్వో, జాయింట్ కలెక్టర్ నార్య పురెడ్డి మౌర్య అన్నారు. గురువారం జాయింట్ కలెక్టర్ పాణ్యం నియోజకవర్గం స్థాయి రిటర్నింగ్ అధికారులతో కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గంలో 357 పోలింగ్ బూతులు, 64 సమస్య ఆత్మక కేంద్రాలతో పాటు మూడు సిపిఎఫ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు.నియోజకవర్గం 357 పోలింగ్ బూతులు ఉన్నాయని పేర్కొన్నారు. నియోజవర్గం మొత్తం 32,2294 మంది ఓటర్లు ఉన్నారని అందులో 75 జాయిన్ జెండర్ మిగతా పురుషులు, స్త్రీలు అందులో స్త్రీల ఓట్ల నియోజవర్గంలో ఎక్కువ శాతం ఉన్నాయని వెల్లడించారు. కల్లూరులో ఐదు సెంటర్లను మరో చోటికి మార్చడం జరిగిందని అలాగే ఓర్వకల్లు మండలంలోని పాలకొల్లు, ఓర్వకల్లోని రెండు కేంద్రాలను మరోచోటికి మార్చడం జరిగిందని, ఈ విషయాన్ని ఓటర్లు పర్యటనలకు తీసుకోవాలని సూచించారు. ఓటర్లను డబ్బు మద్యం ఇతరేత్ర వ్యవహారాలతో ఓటర్లను ప్రభావితం చేయాలని చూసినట్లు ఫిర్యాదులు వస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆమె హెచ్చరించారు.

ఏపీలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం



విశాలాంధ్ర - పెద్దకడబూరు : ఏపీలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి జోస్యం చెప్పారు. గురువారం పెద్దకడబూరు మండల పరిధిలోని తారాపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ గిడ్డాంజనేయస్వామిని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ నాయకులు బసలదొడ్డి ఈరన్న, కోడిగుడ్ల ఏసేపు, మల్లికార్జున, మీ సేవ ఆంజనేయులు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మీ కుటుంబంలో ఒక్కడిగా తనను ఎమ్మెల్యేగా ఆదరించాలని రాఘవేంద్రరెడ్డి కోరారు. ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వాలని, మీ సేవకుడిగా పని చేస్తానని హామీ ఇచ్చారు. రాంపురం రెడ్డి సోదరుల కుటుంబ పాలనకు రాబోయే రోజుల్లో చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజల కోసం టీడీపీ అధినేత చంద్రబాబు ఆరు గ్యారెంటీల పేరుతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, తద్వారా అందరికీ మేలు జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు వసంతకుమార్ కౌశిక్, డీలర్ నరసప్ప పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

విశాలాంధ్ర - కోడుమూరు : నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు సబ్ కార్యాలయ పరిధిలోని సి బెళగల్ మండలంలోని పల్దొడ్డి, కొత్తకోట గ్రామాల పరిధిలో జరిపిన దాడులలో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని పట్టుకొని,నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి మూడు వాహనాలను సీజ్ చేసినట్లు సెబ్ సీఐ రామాంజనేయులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక సెబ్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కర్నూలు ఎస్పి కృష్ణకాంత్,జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి నాగరాజు,అడిషనల్ ఎస్పి కర్నూల్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఎస్ రవికుమార్ సూచనల మేరకు బుధవారం సి.బెళగల్ మండలం

లోని పల్ దొడ్డి దగ్గర జరిపిన దాడులలో పొలకల్లు గ్రామానికి చెందిన గూడూరు నాగరాజు,గూడూరు నాగేష్ అనే ఇద్దరు వ్యక్తులు బజాజ్ డిస్కవరీ, హెూండా షైన్ మోటార్ సైకిళ్ల పైన 20బాక్సులలో 1920 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు తరలిస్తూ పట్టుబడ్డారని వివరించారు. అలాగే కొత్తకోట దగ్గర జరిపిన దాడిలో కల్లూరు మండలం మార్కాపురం గ్రామానికి చెందిన పసుల తిరుమల, రేమట శ్రీనివాసులు అనే ఇద్దరు వ్యక్తులు హీరో స్ప్లెండర్ ప్లస్ వాహనముపై 02 బాక్సుల్లో 192 టెట్రా ప్యాకెట్లు కర్ణాటక మద్యాన్ని తరలిస్తూ పట్టుబడ్డారని పేర్కొన్నారు.మొత్తం మూడు వాహనాలు సీజ్ చేసి,సుమారు లక్ష 33వేల విలువచేసే 22 బాక్సులు 2112 టెట్రా ప్యాకెట్ల కర్ణాటక మద్యం సీజ్ చేసి, నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి,కేసు నమోదు చేసినట్లు చెప్పారు.వీరిని కర్నూలు మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచామని, కేసు దర్యాప్తు దశలో ఉన్నట్లు తెలియజేశారు. ఎస్ఐ అలిబేగ్, హెడ్ కానిస్టేబుల్ హనుమంతు, కానిస్టేబుళ్లు శంకర్ నాయక్, విరూపాక్షి రెడ్డి,వెంకటేష్ నాయక్, అన్సర్ బాషా, ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ అయ్యన్న, ఎమ్మిగనూరు మొబైల్ పార్టీ సిబ్బంది రామచంద్ర, నాగ రాజు, సుంకేసుల చెక్ పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ పాల్గొన్నారు.

వాల్మీకులపై కపట ప్రేమ చూపుతున్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : బోయ వాల్మీకులపై టిడిపి నాయకులు కపట ప్రేమ చూపిస్తున్నారని వైసీపీ నేత బోయ అల్లయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని కంబలదిన్నె గ్రామంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు రాజకీయ లబ్ది కోసమే వాల్మీకులంతా ఒక్కటేనని అందరూ తనకు మద్దతు ఇవ్వాలని కోరడం సరైంది కాదని హితవు పలికారు. రాజకీయ లబ్ది పొందాలని బోయ వాల్మీకులందరినీ నమ్మించి గొంతు కోసే పని పెట్టుకున్నారని ఆరోపించారు. టిడిపి నాయకులు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై రౌడీయిజం, గుండాయిజం, దౌర్జన్యాలు చేసేందుకు సిద్దమవుతారని విమర్శించారు. కొంత మంది నీచ రాజకీయ నాయకులు బోయ వాల్మీకుల పేరు చెప్పుకొని కబ్జాలు, కుళ్ళు, కుతంత్రాలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బోయ వాల్మీకులు కపట ప్రేమను నమ్మవద్దని, అన్ని విధాలుగా అండగా ఉండే రాంపురం రెడ్డి సోదరులకు ఓటువేసి బాలనాగిరెడ్డిని ఆఖండ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చిన్న భీమరాయుడు, మహానంది, శేఖర్, పెద్ద భీమరాయుడు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ధి

విశాలాంధ్ర-కోసిగి : టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని మంత్రాలయం ఉమ్మడి టీడీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి అన్నారు. గురువారం స్థానిక 8, 9 వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ముందుగా టిడిపి నాయకులతో కలిసి బీరప్ప స్వామి , ఆంజనేయస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.చూడి. ఉలిగయ్య, మత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, ఎన్.రామకృష్ణ రెడ్డి, జ్ఞానేశ్, మాజీ జడ్పీటీసీ రామకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పథకాలపై ప్రజలకు వివరించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ లో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. బిసి డిక్లరేషన్ గురించి వివరిస్తూ సైకిల్ గుర్తుకే మీ ఓటు వేసి చేయించాలని ప్రచారం చేశారు. వైసీపీ దొంగల పార్టీ అని, వారి మాయమాటలకు మోసపోకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త పడాలన్నారు. చిరు వ్యాపారస్తులకు, కుమ్మరి , చేనేత కార్మికులు మరియు బడుగు బలహీన వర్గాలు అన్నీ వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే ఒక్క టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు.ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీ లను వివరించారు. అమూల్యమైన రెండు ఓట్లను ఒక ఓటు ఎమ్మెల్యే అభ్యర్థికి, మరో ఓటు ఎంపీ అభ్యర్థికి సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన హనుమేష్, మధు, టిడిపి సీనియర్ నాయకులు సాతనూర్ కోసిగయ్య, పువ్వుల తిక్కయ్య, రఘు, సొట్టయ్య ,బుజ్జి స్వామి, చింతల గేని నర్సిరెడ్డి, పోతుల వీరారెడ్డి, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎ.భార్గవ్ తేజ ఆదేశాల మేరకు గురువారం స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నగరంలోని లేబర్ కాలనీ మునిసిపల్ హైస్కూల్ నుంచి అశోక్ నగర్ ఆంజనేయస్వామి గుడి మీదుగా, ఆటో స్టాండ్, ఉమాదేవి క్లినిక్ గుండా తనిష్క్ ఫంక్షన్ హాల్, టీచర్స్ కాలనీ వరకు నిర్వహించారు. ర్యాలీలో భాగంగా కళాజాత బృందంచేత మాటుపాటల ద్వారా ఓటు హక్కు వినియోగం ఆవశ్యకతను వివరిస్తూ అవగాహన కల్పించడం జరిగింది. కార్య క్రమంలో 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కర్నూలు అర్బన్ ఎమ్మార్వో మోహన్ కుమార్, ఎలక్షన్ డిటి ధనుంజయ, కార్పొరేషన్ సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, సోషల్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ పెంచలయ్య, సిఓ అశోక్, ఆర్పీలు, పొదుపు సంఘాల మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : నగరంలోని స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవా సదన్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు, శాశ్వత లోక్ అదాలత్ ప్రజా ప్రయోజనాల సంస్థ అధ్యక్షుడు ఎం వెంకట హరినాథ్ పాల్గొని, బాల్య వివాహాల నిరోధక చట్టం-2006 ను గురించి తెలియజేశారు. వివాహానికి బాలికలకు 18 ఏళ్లు, బాలురకు 21 ఏళు దాటాలన్నారు. ఈ చట్టం ప్రకారం ఎవరైనా పురుషుడు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న మైనర్ బాలికను వివాహం చేసుకొని, తనతో సంసారం చేసినట్టైతే బాల్య వివాహ చట్టం 2006, పోక్సో చట్టం 2012 సవరణ చట్టం 2019, వాటికి ఎలాంటి శిక్షలు విధించబడును గురించి తెలిపారు. బాల్య వివాహం నిలుపుదల చేసే సమయంలో శిక్షలను తెలియజేస్తూ రాసిన అంగీకార పత్రములను తప్పని సరిగా వరుడు, వరుడి తల్లిదండ్రులు, వధువు తల్లిదండ్రుల సంతకంతో విడివిడిగా తీసుకున్నట్లయితే చాలా వరకు బాల్య వివాహాలను అరికట్టవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సంబందిత శాఖల వారు, అంగనవాడి టీచర్స్ పాల్గొన్నారు.

వేముగోడు గ్రామంలో తాగునీటి కోసం ధర్నా

విశాలాంధ్ర-గోనెగండ్ల: మండల పరిధిలోని వేముగోడు గ్రామంలో గురువారం త్రాగునీటి సమస్య తీర్చాలని గ్రామస్తులు సచివాలయం దగ్గర ఖాళీ బిందెలతో నిరసన తెలిపి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వేసవిదృష్ట హంద్రీ నదిలో వేసిన బోర్లు పూర్తిగా ఎండి పోయాయని, భూగర్భ జలాలు అడుగంటి పోయాయి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా నెలకొందని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఎల్ ఎల్ సీ కాల్వ ద్వారా నీటిని హంద్రీలోకి వదిలితే బోర్లలో భూగర్భ జలాలు పెరగడంతోపాటు గ్రామంలో తాగునీటి సమస్య తీరుందని అన్నారు. వెంటనే ఎల్ఎల్సి కాలువ ద్వారా హంద్రిలోకి నీటిని విడుదల చేయాలని గ్రామస్తులు కోరారు. వెంకటేశ్వర్లు, చిరంజీవి, శ్రీనివాసులు, ఓబులేసు, ఈరన్న, రాము, లక్ష్మణ్, నాయుడు పాల్గొన్నారు.

సబ్ జూనియర్ షూటింగ్ బాల్ క్రీడలకు ప్రేమ్ కుమార్ ఎంపిక

విశాలాంధ్ర - తుగ్గలి : మండల పరిధిలోని రోళ్లపాడు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పసెద్దుల శ్రీదేవి పసెద్దుల సురేంద్ర కుమారుడు పసెద్దుల ప్రేమ్ కుమార్‌కి చదువు, ఆటలపట్ల శ్రద్ధతో పాటు అంకిత భావం ఉండడంతో ప్రేమ్ కుమార్ తల్లీ దండ్రుల ప్రోత్సాహంతో పాటు విద్య నేర్పిన గురువుల సహకారంతో స్కూల్ కాలేజ్‌లలో జరిగే క్రీడా పోటీలలో చురుకుగా పాల్గొని ఇటు తల్లి దండ్రులతోను గురువులతోను తోటి విద్యార్థుల తోను మెప్పు పొందుతూ అంచెలంచెలుగా క్రీడలలో ప్రతిభను చాటుతూ ఎంతో నైపుణ్యం పొంది జాతీయ స్థాయిలలో జరిగే క్రీడలలో పాల్గొని తన ప్రతిభను చాటుకున్నాడు. తన కృషి కష్టాన్ని గుర్తించిన జాతీయ క్రీడా అధికారులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో గజిరా బాద్ నందు జరగబోయే 42వ నేషనల్ సబ్ జూనియర్ షూటింగ్ బాల్ క్రీడలకు ఎన్నిక చేయడంతో 42వ నేషనల్ సబ్ జూనియర్ షూటింగ్ బాల్ క్రీడలలో పాల్గొనేందుకు ఈనెల 29వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరగబోయే కార్యక్రమంలో పాల్గొంటు న్నందుకు ప్రేమ్ కుమార్ షూటింగ్ బాల్ క్రీడలో ఇంకా మెరుగైన ప్రతిభను కనపరచి మంచి విజయంతో తిరిగిరావాలని రోళ్లపాడు గ్రామ ప్రజలు సీపీఐ జిల్లా సమితి సభ్యులు రోళ్లపాడు పి.వెంకటేష్, నంద్యాల జిల్లా ఎఐటిసి ప్రధాన కార్యదర్శి సుంకయ్య, ఆనంద్ కుమార్, రాజు, రాజ్ కుమార్, రోళ్లపాడు గ్రామస్తులు తెలిపారు.

అమ్మాయిలకు సమాన హక్కులు పంచాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : అమ్మాయిలకు సమాన హక్కులు పంచాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్లు విజయ కుమారి, వీర గోవిందమ్మ స్పష్టం చేశారు. గురువారం పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమంపై అంగన్వాడీలు, ఆశావర్కర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడ పిల్లలను కాపాడుదామని, తల్లి గర్భంలో ఆడ శిశువు అంటే చిదిమేయడానికి ప్రయత్నించవద్దని కోరారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాలకు హక్కులు పంచాలని సూచించారు. ఆడ పిల్లలపై లింగ వివక్ష చూపరాదని హితవు పలికారు. 18 ఏళ్లు నిండని కిషోర్ బాలికలకు బాల్య వివాహాలు చేయరాదని, అలా చేస్తే చట్టరీత్యా నేరమని తెలి పారు. ఆరోగ్య వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 29 మార్చి, 2024

అందరి చూపు ఆలూరు వైపే

- అదిష్టానం ఎవరి వైపు మొగ్గుచూపుతుందో..
- తమకే అంటున్న ఆశావహులు తేల్చని అధిష్టానం
- ఆలస్యం అయితే నష్టం జరుగుతుందంటున్న నేతలు

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : అందరి చూపు ఆలూరు సీటు అదిష్టానం ఎవరికి కేటాయిస్తుంది అన్న దానిపై పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలోచనలో ఉన్నారు. అదిష్టానం ఎవరివైపు మొగ్గుచూపుతుందో నని ఆశావహులు ఎదురు చేస్తున్నారు. తమకే రావచ్చని గుమ్మనూరు జయరాం, సుజ తమ్మ, వీరభద్రగౌడ్, వైకుంఠం జ్యోతి తదితరులు ప్రచారం చేసుకుంటున్నారు. కాని అదిష్టానం ఎటూ తేల్చకుండా ఆలస్యం చేయడం వలన పార్టీకి నష్టం చేకూరుతుందని పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. కర్నూలు జిల్లాలో 7 నియోజకవర్గాల్లో పొత్తుల్లో భాగంగా టీడీపీ ఆ సీటును బీజేపీకి కేటాయించారు. టీడీపీ ఆలూరు తప్ప అన్ని నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించింది. ఆలూరు సీటుపై ఇంత వరకు తేల్చకపోవడంతో కార్యకర్తలు బరిలో ఎవరు నిలుస్తారనే దానిపై ఎటూ తేల్చుకోలేక ఇబ్బం దులు పడుతున్నారు. వైసీపీ అభ్యర్థిని ప్రకటించి సుమారు రెండు మాసాలు దాటింది. వైసీపీ అభ్యర్థి నిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రచారం చేసుకుంటున్నారు. టీడీపీ అభ్యర్థి ఎవరో తేల్చుకోవాలని వైసీపీ నేతలు టీడీపీ నాయకులపై విమర్శలు చేయడం టీడీపీ కార్యకర్తలు, నేతలు జీర్ణించుకోలేకున్నారు. బరిలో నిలవడానికి సుమారు 10 మంది అభ్యర్థులు సిద్దంగా ఉన్నా అదిష్టానం అభ్యర్థిని ప్రకటించడంతో ఎందుకు ఆలస్యం చేస్తుందని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. అదిష్టానం తమ వద్ద ఉన్న సమాచారం మేరకు అభ్యర్థిని ప్రకటిస్తే బాగుంటుందని లేని పక్షంలో నష్టం జరుగుతుందంటున్నారు.ప్రస్తుతం ప్రచారం ఉన్న మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం లేదా కోట్ల సుజాతమ్మ, వీరభద్రగౌడ్‌లలో ఒకరికి సీటు కేటాయించే అవకాశాలు ఉన్నాయని పుకార్లు వస్తున్నాయి. నియోజకవర్గంలో టీడీపీకి బలమైన క్యాడర్, నేతలు ఉన్నా సమన్వయం లేక పోవడం వలననే ఇబ్బందులు వస్తున్నా యని కొంత మంది కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. అదిష్టానం ఆలస్యం చేయకుండా నియోజకవర్గంలో అందరిని కలుపుకుపోయో నేతను ఎంపిక చేయాలని కోరుతున్నారు.

మేము సిద్ధం పర్యటనను జయప్రదం చేద్దాం

మండల కన్వీనర్ జిట్టా నాగేష్ యాదవ్

విశాలాంధ్ర – తుగ్గలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేము సిద్ధం బస్సు యాత్ర సందర్బంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు పర్యటనను ముగించుకొని పత్తికొండ లో రాత్రి బస చేశారన్నారు. తిరిగి మరుసటిరోజు 30 వ తేదీ పత్తికొండ నియోజకవర్గంలోని తుగ్గలి మండలంలోకి ఉదయం 10 గంటలకు బస్సు యాత్ర మొదలై తుగ్గలి మండల ప్రజలతోను పత్తికొండ నియోజకవర్గం ప్రజలతోను ముఖాముఖి కార్యక్రమం ఉంటుందన్నారు.అనంతరం పత్తికొండ నియోజకవర్గం లోని వివిధ మండలాల లోని వైస్సార్సీపీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,సచివాలయం కన్వీనర్లు, గృహ సారదులు, ప్రజలు,పార్టీ కార్యకర్తలు ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొని పర్యటనను జయప్రదం చేయాలనీ తుగ్గలి మండల వైస్సార్సీపీ కన్వీనర్ జిట్టా నాగేష్ యాదవ్ పిలుపునిచ్చారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ..

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎ.భార్గవ్ తేజ ఆదేశాల మేరకు గురువారం స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాజాత బృందం పాటల ద్వారా ఓటు హక్కు వినియోగం ఆవశ్యకతను వివరించారు. 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎమ్మార్వో మోహన్ కుమార్, ఎలక్షన్ డిటి ధనుంజయ పాల్గొన్నారు.

దరఖాస్తుకు గడువు పెంపు ..

విశాలాంధ్ర– ఎమ్మిగనూరు : విధ్యార్థులు ఎపిఆర్జేసి, ఏపిఆర్డిసి, ఎపిఆర్ లో ఐదవ తరగతి లో చేరడానికి,6,7,8 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లలో చేరడానికి దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ మార్చి 31 తేదీతో ముగియనుందని డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జయం శ్రీనివాస గుప్త విధ్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జయం శ్రీనివాస గుప్త తమ కార్యాలయం నందు మీడియా తో మాట్లాడుతూ పది ఎపిఆర్జేసి కళాశాలల కు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది మార్చి 31 అని విద్యార్థులు త్వరపడి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేమాదిరిగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏపిఆర్ స్కూల్స్ లో 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవడానికి కూడా చివరి తేది మార్చి 31అని త్వరపడి దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.అదే మాదిరిగా రాష్ట్రం లో ఏకైక డిగ్రీ కళాశాల నాగార్జున సాగర్ మొదటి సంవత్సరం డిగ్రీ లో చేరుటకు కూడా ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవడానికి కూడా చివరి తేది మార్చి 31అని, త్వరపడి దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.పై తెలిపిన అన్ని తరగతుల ప్రవేశాలకు ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ప్రభుత్వం కల్పిస్తున్న నాణ్యమైన విద్య,అనుభవజ్ఞులైన , సుశిక్షితులైన అధ్యాపక బృందం,మంచి హాస్టల్ వసతి సదుపాయం , ఆటలు పోటీలు, టుటోరియల్ వంటి సదుపాయాలతో క్రమశిక్షణ కలిగిన, మంచి బంగారు భవిష్యత్తు కోసం విద్యార్తులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్న గురుకులాల్లో గడువు తేదీలోగా దరఖాస్తును చేసుకోవాలని సూచించారు.

బస్సు యాత్రకు మేమంతా సిద్ధం

: కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర – కోడుమూరు : సీఎం జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్రలో భాగంగా శుక్రవారం ఎమ్మిగనూరులో జరిగే బహిరంగ సభకు మేమంతా సిద్ధంగా ఉన్నామని,అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కోడుమూరు నియోజకవర్గ సమన్వయ కర్త,కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి,కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ లు తెలిపారు. గురువారం పట్టణంలోని స్థానిక కోట్ల హర్ష కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మిగనూరులో జరిగే బస్సు యాత్ర బహిరంగ సభకు కోడుమూరు నియోజకవర్గ పార్టీ శ్రేణులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు అందరూ భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రఘునాథ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి మండల పార్టీ కన్వీనర్ రమేష్ నాయుడు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన 40 మంది యువకులు



విశాలాంధ్ర-వెల్దుర్తి : పత్తికొండ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యాంబాబు సమక్షంలో గురువారం పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయం నందు టిడిపినాయకులు శంకర్రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు టి.బలరాం గౌడ్ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన 40 మంది యువకులు తెలుగుదేశం పార్టీలోచేరారు. వీరిని కేఈ.శ్యాంబాబు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకిఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు,రమాకాంత్ రెడ్డి నాయకులు రామచంద్రనాయుడు,హెూటల్ శీను, బాలరాజు, బజారు, ఉస్మాన్, బషీర్, చిన్నగోపాల్ గౌడ్,రాఘవేంద్రగౌడ్, ఎన్.బాబురావు, ఎం. చిట్టి బాబు, ఎం. మధుకిరణ్, అశోక్,రాంబాబు, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ సంబంధం నేపథ్యంలో భర్త హత్య

విశాలాంధ్ర – దేవనకొండ రూరల్ : భర్త అనుమానిస్తున్నాడని భార్య, కొందరితో కలిసి హత్య చేసిన సంఘటన మండల పరిధిలో చోటు చేసు కుంది. గుండ్లకొండ గ్రామానికి చెందిన కురువ పద్మావతి, బోయ మల్లయ్యతో అక్రమ సంబంధం కలిగి వున్న విషయంను తెలుసుకున్న కురువ పద్మావతి భర్త కురువ లక్ష్మన్న తన భార్య కురువ పద్మావతితో గొడవపడి వేదిస్తుండగా, వేదింపులు భరించలేక కురువ పద్మావతి తన కుమారుడు కురువ వెంకటేష్‌తో తండ్రి కురువ లక్ష్మన్న అనవసరంగా నన్ను అనుమానిస్తున్నాడని మన కుటుంబ మర్యాద పోతుందని తండ్రి పైన అసహ్యం కలిగేరీతిలో రెచ్చగొట్టి కురువ పద్మావత, తన కుమారుడు కురువ వెంకటేష్, తన ప్రియుడు బోయ మల్లయ్య ఏ బుడ్డ మల్లయ్యతో కలిసి తన భర్తను చంపాలని నిర్ణయించుకున్నారు. ఫిబ్రవరి 17న రాత్రి నిద్రమాత్రల పొడి చిత్రాన్నంలో కలిపి తన భర్తకు పెట్టగ, కురువ లక్ష్మన్న ఇంటిలో తిని గాఢ నిద్రలో వుండగా రాత్రి 11.00గంటలకు ముగ్గురు కలిసి కురువ లక్ష్మన్న గొంతుకు తాడుతో బిగించి హత్య చేశారు. శవం ను కారులో తీసుకొని పోయి అనంతపురం జిల్లా, పామిడి మండ లంలో గల జాతీయ రహదారి-44 రోడ్డులో వున్న పెన్నానది ఒడ్డుకు వున్న చెట్లపొదలలో పడవేశారు. కురువ లక్ష్మన్న కనుపడుట లేదని ఈ నెల 15న దేవనకొండ పోలీస్‌స్టేషన్‌లో ఏమీ తెలియనట్లు ఫిర్యాదు చేశారు

గోనెగండ్ల పీహెచ్‌సీలో బేటి బచావో.. బేటి పడావో..

విశాలాంధ్ర-గోనెగండ్ల: మండల కేంద్రమైన గోనెగండ్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం బేటి బచావో బేటి పడావో అనే ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ సఫరున్నిసా బేగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ సఫరున్నిసాబేగం మాట్లాడుతూ తల్లి కడుపులో పుట్టబోయే బిడ్డ ఆడ బిడ్డ కావచ్చు, మగ బిడ్డ కావచ్చు కానీ తల్లి కడుపులో పుట్టబోయే బిడ్డను ముందుగానే తెలుసుకొని ఆడపిల్ల అయితే హత్యలకు పాల్పడడం, ఆడపిల్లల పుట్టుక పట్ల ఆసక్తి లేకపోవడం వంటి నిర్ణయాలను ఆలోచనలను పారద్రోలుకుందాం.. ఆడపిల్లలు పుట్టితే ఆరోగ్యంగా ఎదిగేందుకు మంచి పౌష్టికాహారం అందించి మంచి చదువులు చదివించాలన్నారు. .ఆడపిల్లలను రక్షిద్దాం అనే నినాదంతో లింగ వివక్షత లేకుండా మగ పిల్లలతో ఆడపిల్లలను కూడా సమానంగా పెంచుతూ అన్ని రంగాల ప్రోత్సాహాలను కల్పిద్దామని తెలియజేశారు. తల్లిదండ్రులు వారి పిల్లలతో స్నేహ పూర్వ కంగా ప్రతి విషయంలోనూ ఒకరినొకరు పంచుకోవాలన్నారు. జనాభా ప్రాతిపదికన మగ పిల్లల సంఖ్య విపరీతంగా పెరుగుతూ అమ్మాయిల సంఖ్య తగ్గడం సమాజ శ్రేయస్సు అభివృద్ధి కి కూడా అనేక ఆటంకాలు కలుగుతాయి అన్నారు. అలాగే అమ్మాయిలకు బాల్యవివాహాలు చేయడం సరికాదన్నారు. అమ్మాయిల వయసు 18 ఏళ్లు నిండితేనే, అబ్బాయిలకు 21 ఏళ్లు నిండితే వివాహాలు చట్టపరంగా చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎస్ జరీనా బేగం, ఎం భాగ్యలక్ష్మి రాజ్యలక్ష్మి లు, హెల్త్ సూపర్వైజర్ దేవ కుమారి, పి హెచ్ ఎన్ భారతి, ఏఎన్ఎం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, ఏపీఎం ముక్కెన్న, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై మాట్లాడుతూన్న సిడిపీఓ సఫరున్నిసాబేగం

జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా బి.కృష్ణమూర్తి

విశాలాంధ్ర–కర్నూలు ఎడ్యుకేషన్ : జిల్లా న్యాయ వాదుల సంఘం ఎన్నికలలో హెూరా హెూరీగా జరిగిన పోరులు జిల్లా న్యాయవాధుల సంఘం అధ్యక్షునిగా బి.కృష్ణమూర్తి ఎన్నికైనారు. జిల్లా న్యాయవాదుల సంఘము ప్రాంగణంలో ఉదయం 8 గంటల ప్రారంభం అయిన పోలింగ్ మధ్యాహ్నం 2.00 వరకు పోలింగ్ జరిగింది. మొత్తం 850 ఓట్లు ఉండగా 689 ఓట్లు పోల్అయ్యాయి. మద్యాహ్నం 3గం ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారభమయింది. ఎన్నికల ఫలితాలను ఎన్నికల అధికారి సి.ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా బి.కృష్ణమూర్తి తన సమీప ప్రత్యర్థి బి.చంద్రునిపై 38 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. చంద్రుడుకి 320 ఓట్లు రాగా కృష్ణమూర్తి కి 358 ఓట్లు వచ్చాయి.ప్రధాన కార్యదర్శి స్థానానికి జరిగిన పోటీలో బి.ఎస్.రవికాంత్ ప్రసాద్ తన సమీప ప్రత్యర్థి ఎం.వెంకటేశ్వర్లు పై 271 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. బిఎస్ రవికాంత్ ప్రసాద్‌కు 436 ఓట్లు రాగా ఎం.వెంకటేశ్వర్లుకు 165 ఓట్లు వచ్చాయి. సంయుక్త కార్యదర్శిగా డి.విక్రమ్ సింగ్, కోశాధికారిగా ఎం.మహబూబ్ బాష, గ్రంధాలయ కార్యదర్శిగా ఎస్.రామనాథ్, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా బి.సుధీర్ ఒక్కొక్కరే నామినేషన్ వేయటంతో వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గెలుపొందిన కార్యవర్గ సభ్యులకు ఎన్నికల అధికారి సి.ప్రభాకర రెడ్డి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఎన్నికల ప్రక్రియలో మద్దెల శ్రీనివాసరెడ్డి, కె.రాజమోహన్ రెడ్డి, ఎస్.ఎ.ఇందు మతి, బాబుసాహెబ్ పాల్గొన్నారు. ఎన్నికలు సజావు గా జరగటానికి సహకరించిన బార్ అసోసియేషన్ న్యాయవాదులకు ఎన్నికల అధికారి సి.ప్రభాకర రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీలో యువత ఖాళీ

- నందమూరి నగర్ నుంచి భారీగా టీడీపీలో చేరిన యువత

విశాలాంధ్ర-నంద్యాల టౌన్ : నందమూరి నగర్ 37వ వార్డు నుంచి నంద్యాల టీడీపీ ఒకటో వార్డు కౌన్సిలర్ నాగార్జున, మాబు గుల్లి, మణికంఠ ఆధ్వర్యంలో నాజీర్, సమీర్, రజీఫ్, చోటు, ఖాదర్, రవి, గౌస్‌తో పాటు 200 మంది యువకులు నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి టిడిపి కండువా చేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఫరుక్, ఫిరోజ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఉన్న పథకాలకు ఆకర్షితులై భారీ ఎత్తున యువత టీడీపీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. మేలో జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి సీఎంగా చంద్రబాబు నాయుడుని చేసుకోవాలని, నంద్యాల లో ఎన్ఎండి ఫరూక్‌ని ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించుకోవా లని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వేసవిలో ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి....

- రాంకో వైద్యుడు రాజశేఖర్

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల: వేసవిలో ఆరోగ్యం పై శ్రద్ధ చూపి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాంకో వైద్యులు రాజశేఖర్ తెలిపారు. గురువారం మండలంలోని కలువటాల గ్రామంలో రాంకో సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలోఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.వైద్య శిబిరం నందు కీళ్ల నొప్పులు, జ్వరం, జలుబు, దగ్గు, బీపీ, షుగర్ తదితర వ్యాధులకు వైద్యులు చికిత్స అందించారు. 80మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు.

శ్రీశైలానికి పాదయాత్ర చేపట్టిన కర్ణాటక భక్తులు..

విశాలాంధ్ర – హెూళగుంద : శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం కోసం కర్ణాటక భక్తులు దాదాపు వేయి మంది కాలినడకన పాదయాత్ర చేపట్టారు . కర్ణాటక భక్తులకు హెూళగుందలో మల్లన్న స్వామి భక్తుల బృందం గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మెడికల్ స్టోర్ యజమాని సిద్ధమల్ల భక్తులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మార్లమడకి, చిన్నహేట, బిజీ హళ్లి, ఎల్లార్తి తదితర గ్రామాల్లో శ్రీశైల మల్లన్న పాదయాత్ర చేస్తున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వాదనహట్టి స్వామి వారి ఆధ్వర్యంలో వెయ్యి మంది భక్తులు పాదయాత్ర చేపట్టినట్లు మెడికల్ స్టోర్ యజమాని సిద్ధమల్ల తెలిపారు .మహిళా భక్తులు పిల్లలు పాదయాత్రలో పాల్గొన్నారు .కర్ణాటక భక్తులు సిద్దేశ్వర స్వామి, సాయిబాబా, సాయి అన్న దర్గా లో ప్రత్యేక పూజలు చేశారు మండుటెండను లెక్కచేయకుండా భక్తులు పాదయాత్ర చేశారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో సమీక్షలు నిర్వహించాలి

ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై జిల్లా కలెక్టర్ డా జి.సృజన ఆదేశాలు

విశాలాంధ్ర బ్యూరో –కర్నూలు : ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో సమీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం ఎన్నికల అంశాలపై ఆర్వో లు, మునిసిపల్ కమిషనర్ లు,తహశీల్దార్లు, ఎంపిడిఓ లతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయి నుండి ఎమ్ సిసి అమలు కి సంబంధించి వచ్చే నివేదికలకు, ఇతర మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను గమనిస్తే చాలా తేడా ఉందన్నారు.. ఫ్లయింగ్ స్క్వాడ్ టీము ల నివేదికలను సి విజిల్ యాప్ లో వస్తున్న ఫిర్యాదులతో, న్యూస్ ఛానళ్లు,పత్రికల్లో వస్తున్న ప్రతికూల వార్తలతో కౌంటర్ చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు..అందులో వచ్చిన వాటిని ఎఫ్ఎస్టి టీమ్ లు రిపోర్ట్ చేస్తున్నారా? లేదా? అనే విషయంపై సంబంధిత ఎఫ్ఎస్టి టీం లతో సమీక్ష నిర్వహించుకోవాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.సి విజిల్ యాప్ లో ఎమ్ సిసి ఉల్లంఘనలకు సంబంధించి ఫిర్యాదు చేసిన ప్రజల ఐడెంటిటీ రహస్యంగా ఉంచాలని, అలా కాకుండా వారి ఐడెంటిటీని ఇతరులకు తెలిపి సంబంధితులకు హాని కలిగించినట్లయితే సంబంధిత టీములు బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. పిఓ, ఎపిఓ లకు ట్రైనింగ్ ఆర్డర్లు జనరేట్ చేసిన తర్వాత, మినహాయింపు కోరుతూ చాలా దరఖాస్తులు వస్తాయని, వచ్చిన దరఖాస్తులను స్వీకరించి ప్రతి ఒక్క దరఖాస్తును స్వయంగా పరిశీలించి, కారణాలు నిజమైనవైతే తప్ప మినహాయించడం జరగదని కలెక్టర్ స్పష్టం

చేశారు. గతంలో మెడికల్ క్యాంపులకు హాజరైన 400 మంది సిబ్బందిలో 190 మంది ఆరోగ్య పరిస్థితి నిజంగా బాగాలేదని తెలడంతో వారిని ఎన్నికల విధులనుండి మినహాయించడం జరిగిందని, మిగిలిన 210 మంది ఆరోగ్య పరిస్థితి బాగున్నందున వారికి మినహాయింపు ఇవ్వలేదని కలెక్టర్ పేర్కొన్నారు.మార్చి 30, ఏప్రిల్ 1 వ తేదీన బూత్ లెవెల్ అధికారులకు, సెక్టోరియల్ అధికారులకు నిర్వహించాల్సిన శిక్షణ కార్యక్రమాలు పూర్తయిన తర్వాత ఎవరైతే ఉద్యోగులు మినహాయింపు కోరుతున్నారో అలాంటి వారి కోసం మెడికల్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు.క్యాంపులకు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, నిజమైతే మినహాయించడం జరుగుతుందన్నారు.. శిక్షణా కార్యక్రమాలకు గైరుహాజరైతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారులు అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో మాట్లాడి ఇంకా ఎవరికి ఎవరికీ సర్వ్ చేయలేకపోయారు, ఏ కారణంతో చేయలేకపోయారు అనే వివరాల లిస్ట్ ను సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు.విధులు నిర్వహించనున్న సిబ్బంది పోలింగ్ కేంద్రాలలో రాత్రికి బస చేయాల్సి ఉంటుందని, పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఇంకా కల్పించాల్సినవి ఏవైనా ఉంటే త్వరితగతిన కల్పించాలన్నారు. ముఖ్యంగా అర్బన్ ప్రాంతాలలో మొబైల్, బయో టాయిలెట్స్ లాంటివి ఏర్పాటు చేయాలనుకుంటున్నారని, వాటిలో స్నానం చేయడానికి వీలవుతుందో లేదో పరిశీలించాలన్నారు.టెలికాన్ఫరెన్స్ లో పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.